


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com /ntdailyonline

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 22.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 238 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి


గురువారం, సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 6-20. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి పగలు 1-22 వరకు. నక్షత్రం: పుష్యమి సాయంత్రం 4-43 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-33 నుంచి ఉదయం 11-19 వరకు. అమృతకాలం: ఉదయం 9-40 నుంచి ఉదయం 11-26 వరకు.



## ఫాలీ నారీమన్ అస్తమయం

భారత న్యాయ వ్యవస్థపై చెరగని ముద్ర

ప్రధాని, సీజేఐ సహా పలువురి సంతాపం › 8



వనదేవతల దర్శనానికి తరలివచ్చిన భక్తకోటితో మేడారం జనసంద్రమైంది. జంపన్నవాగు జనగంగను తలపిస్తున్నది. కనుచూపుమేర గుడారాలే దర్శనమిస్తున్నాయి. (ఇన్‌సెట్లో) కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకొస్తున్న పూజారులు

# కదిలొచ్చిన కన్నెపల్లి కల్పవల్లి

## గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

**తల్లి రాక కోసం ఎదురుచూపు.. నేడు సమ్మక్క ఆగమనం**

**నిర్విఘ్నంగా తొలి ఘట్టం.. భక్త జనసంద్రంగా మేడారం**

మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలుదిశల నుంచి పరుగుపరుగున తరలివచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనం.. పుట్టపగిలి చీమలొచ్చినట్టు! ఎటుచూసినా పారవశ్యం.. జనగంగ జంపన్నవాగులో ఓలలాడినట్టు! పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది.


రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత సారలమ్మ బుధవారం గద్దెకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. కన్నెపల్లి- మేడారం దారంతా భక్తజనం ప్రణమిల్లింది. జంపన్నవాగు జన సందోహంతో పరవళ్లు తొక్కింది. తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంత కండ్లు చేసుకొని ఎదురు చూస్తున్నది. › 3




## భారత్ జీపీటీ 'హనుమాన్'

సంయుక్తంగా అభివృద్ధి చేసిన రిలయన్స్, 8 ఐఐటీలు

వచ్చే నెలలో ప్రారంభం › 8



## డయాబెటిస్‌కు రెడ్‌లైట్ థెరపీ!

బ్లడ్ షుగర్ స్థాయిలు 28 శాతం నియంత్రణ › 7

తాజా అధ్యయనంలో వెల్లడి



## కృత్రిమ వృషణాలు

వంధ్యత్వానికి చెక్ › 7

తొలిసారి అభివృద్ధి చేసిన బార్-ఇలాన్ యూనివర్సిటీ



## ఇసుకపై వార్తలు రాస్తే పాతాళానికి తొక్కేస్తాం

సీతక్కపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం › 10

నమస్తే తెలంగాణపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఫైర్

# సగం గల్లంతు

## గ్రూప్-1లో మహిళలకు తగ్గిన పోస్టులు

## గత నోటిఫికేషన్‌లో 225.. ఈసారి 109



**తాజాగా పోస్టులు పెరిగినా తగ్గిన మహిళల వాటా**

**రోస్టర్ జాబితాలో మహిళా రిజర్వేషన్లకు మంగళం**

**నోటిఫికేషన్‌లో పోస్టుల భర్తీకి 15 భాగాలుగా రిజర్వేషన్లు**

**క్యాటగిరీలో కనీసం 3 పోస్టులుంటేనే ఒకటి మహిళలకు**

**అంతకంటే తక్కువగా ఉంటే జనరల్ క్యాటగిరీతోనే భర్తీ**

**ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీల్లో మహిళలకు దక్కేది 20 శాతంలోపే**

**బీసీ సబ్ క్యాటగిరీలో మహిళలకు పోస్టులు ఇంకా తక్కువే**

**డిప్యూటీ కలెక్టర్ పోస్టుల్లో 33 శాతం కోటా 15 పోస్టులు**

**నోటిఫికేషన్ ప్రకారం ఏడు పోస్టులే దక్కే అవకాశం**

వరంగల్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో మహిళలకు పోస్టులు భారీగా తగ్గిపోయాయి. ఈ నోటిఫికేషన్ ప్రకారం మహిళలకు ఉద్యోగం దక్కాలంటే పురుషులకంటే రెట్టింపు కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కీలకమైన రోస్టర్ జాబితాలో మహిళా రిజర్వేషన్లు తొలగించడం, పోస్టులన్నింటినీ జనరల్ క్యాటగిరీగా చూపడంతో ఈ పరిస్థితి తలెత్తింది. 18 విభాగాల్లో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి టీఎస్‌పీఎస్సీ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ఖాళీల క్రమాన్ని ఓసీ, ఈడబ్ల్యూఎస్, బీసీ-ఏ, బీసీ-బీ, బీసీ-సీ, బీసీ-డీ, బీసీ-ఈ, ఎస్సీ, ఎస్టీ, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ (వీహెచ్, హెచ్‌హెచ్, ఓహెచ్, ఎంహెచ్), ఎక్స్ సర్వీస్, స్పోర్ట్స్ క్యాటగిరీలుగా పేర్కొన్నది. మహిళలకు ప్రత్యేకంగా ఎక్కడా రిజర్వు చేయలేదు. గత బీఆర్‌ఎస్ సర్కారు 2022 ఏప్రిల్ 26న 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో జనరల్ క్యాటగిరీకి 278 పోస్టులు, మహిళలకు 225 పోస్టులు రిజర్వ్ › 11వ పేజీలో

### 485 పోస్టులకు సింగరేణిలో నోటిఫికేషన్



**సీఎండీకి డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం** › 11

**ఈ ఏడాది వెయ్యి కారుణ్య నియామకాలు**

**నేడు నోటిఫికేషన్ జారీ చేస్తాం: సీఎండీ**

### నర్సింగ్ ఆఫీసర్లను టీఎస్‌పీఎస్సీ భర్తీ చేసిందట!

**టీవీవీపీలో నిర్లక్ష్యంగా మూమెంట్ ఆర్డర్లు**

**ఎంహెచ్‌ఎస్‌ఆర్బీకి బదులు టీఎస్‌పీఎస్సీ పేరుతో ఉత్తర్వులు జారీ** › 11



# దీపాదాస్‌కు బెంజ్ గిఫ్ట్!

**కాంగ్రెస్-బీజేపీ మధ్య 'కానుక' కయ్యం**

**ఎంపీ టికెట్ కోసమే కారు ఇచ్చారు**

**బీజేపీ నేత ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఆరోపణ**

**పరువు నష్టం దావా వేస్తా: రేణుకా చౌదరి**

**సాక్ష్యాధారాలు ఉన్నాయి: ప్రభాకర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్- బీజేపీకి మధ్య 'కారు చిచ్చు' రాజుకున్నది. ఎంపీ టికెట్ ఆశావహుల్లో ఒకరు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి 'బెంజ్ కారు' బహుకరించినట్టు బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ చేసిన ఆరోపణ ఇరు పార్టీల మధ్య మంటలు రాజేసింది. ప్రభాకర్‌పై పరువు నష్టం దావా వేస్తామని కాంగ్రెస్ నేత, రాజ్యసభకు ఎన్నికైన రేణుకా చౌదరి బుధవారం హెచ్చరించారు. దీనిపై ప్రభాకర్ కూడా దీటుగా స్పందించారు. దీపాదాస్‌కు బెంజ్ కారు కొనివ్వడంపై తనవద్ద పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయని స్పష్టంచేశారు. దీంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇంతకూ ఎంపీ టికెట్ కోసం దీపాదాస్ మున్షీకి ఖరీదైన బెంజ్ కారు కొనిచ్చిన నాయకుడు/నాయకురాలు ఎవరన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నది. ఈ ఆరోపణలపై దీపాదాస్ మాత్రం ఇంతవరకూ స్పందించలేదు. ఈ అంశాన్ని కాంగ్రెస్ నాయకులు కొందరు పార్టీ అధిష్ఠానం దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు › 8వ పేజీలో

# వారంలో ఫ్రీ కరెంట్

- 500కే గ్యాస్ సిలిండర్.. తెల్లరేషన్‌కార్డు ఉంటేనే వర్తింపు
- మార్చి 15లోగా రైతుబంధు పూర్తి.. రుణమాఫీ బాధ్యత నాదే
- పాలమూరు-రంగారెడ్డి జాతీయహోదాకు బీజేపీ మంగళం
- వాళ్లు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారో చెప్పాలి?
- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డి
- కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



కొడంగల్‌లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నారాయణపేట/కోస్గి, ఫిబ్రవరి 21: వారం రోజుల్లో మరో రెండు గ్యారెంటీలను అమలుచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వారం రోజుల్లో రూ.500కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డుదారులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేస్తామని వెల్లడించారు. మార్చి 15లోగా అందరికీ రైతుబంధు అందజేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ బాధ్యత తనదేనని చెప్పారు. 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ › 10వ పేజీలో

### హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన కేసీఆర్

గత పాలకుల నిర్ణయాలను కొనసాగిస్తాం

సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 10



దుబాయ్ నుంచి వచ్చి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన శివరాత్రి రవిని ఆలింగనం చేసుకొని రోదిస్తున్న కుటుంబ సభ్యులు; (ఇన్‌సెట్‌లో) శివరాత్రి మల్లేశం, రవి

# ఎడారి చెరకు తెర

## 18 ఏండ్ల శిక్ష తర్వాత సొంతూరుకు

- మరో ఇద్దరు దుబాయ్ జైలు బాధితులకు విముక్తి
- 20 ఏండ్లకు ఇంటికి చేరిన శివరాత్రి మల్లేశం, రవి
- ఎయిర్‌పోర్టులో కన్నీటి పర్యంతమైన భార్య, పిల్లలు
- ఫలించిన మాజీ మంత్రి కేటీఆర్ 17 ఏండ్ల కృషి › 10
- కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో ఫ్లెక్సీల ఏర్పాటు

# ఒకటిన జీతాలు.. ఉత్తమాటేనా!

- జీతాలు అందక చిరుద్యోగులు విలవిల
- 21న లైబ్రేరియన్ల చేతికి వేతనాలు
- అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకూ అంతే
- 10 వేల మందికి నెల జీతం బకాయి
- అటకెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): తాము అధికారంలోకి వస్తే ఠంచనుగా ఒకటో తేదీనే వేతనాలు ఇస్తామన్న రేవంత్ హామీ మాటలకే పరిమితమైంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు నెలలు గడిచినా ఒకటో తేదీన జీతాలు అందని ద్రాక్షగానే మారింది. లైబ్రేరియన్ల దగ్గరి నుంచి చిరుద్యోగుల వరకు సకాలంలో వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. మూడు నెలలుగా వేతనాల కోసం ఎదురుచూస్తున్న లైబ్రేరియన్లకు పలు విన్నపాలు, ఒత్తిళ్ల తర్వాత ప్రభుత్వం బుధవారం కొన్ని జిల్లాల్లో వేతనాలు విడుదల చేసింది. మూడు జిల్లాలోని ఉద్యోగులకు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జనవరి నెల వేతనాలు కూడా ఇప్పటి వరకు అందలేదు. టెస్కో ఇవ్వాల్సిన యూనిఫాం వస్త్రం కొనుగోలు అడ్వాన్స్‌ను మళ్లించి డిసెంబరు నెల వేతనాలను ఎలాగోలా సరిపెట్టారు. పోలీసుశాఖలోని హోంగార్డులకు ఈ నెల 14, 15 తేదీల్లో వేతనాలు ఇచ్చారు. నేషనల్ హెల్త్‌మిషన్ కింద పనిచేస్తున్న ఉద్యోగుల్లో చాలామందికి రెండు నెలలుగా › 8వ పేజీలో



చలో ఢిల్లీ సందర్భంగా బుధవారం పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభూ వద్ద రైతులపైకి పోలీసులు ప్రయోగించిన టియర్‌గ్యాస్ షెల్ పేలడంతో చెలరేగిన మంటలు

# పేలిన టియర్‌గ్యాస్

## తలకు గాయాలతో యువరైతు మృతి.. 'చలో ఢిల్లీ' మార్చ్ ఉద్రిక్తం

పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో రైతులపై టియర్‌గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు

రెండు రోజుల పాటు మార్చ్ నిలిపివేత.. భవిష్యత్ కార్యాచరణపై 23న నిర్ణయం › 7

ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం.. భారీగా ట్రాఫిక్ జామ్.. మరో దఫా చర్చలకు కేంద్రం ఆహ్వానం